వ్యాపార రంగంలో మహిళామణులు ముందంజ

నాబార్డ్ డీడీఎం నాగార్జున

విశాలాంధ్ర - శృంగవరపుకోట: వ్యాపారరంగంలో మహిళా మణులు ముందంజలో ఉంటూ ఆర్థికంగా రాణిస్తున్నారని నాబార్డు డీడీఎం నాగార్జున హర్షం వ్యక్తం చేశారు. పీఎంఈజీపీ పథకం కింద ఎస్.కోట, జామి మండలాల్లో మహిళలు ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడరీ మిషన్, పేపర్ ప్లేట్, జెరాక్స్ యూనిట్లు, ఫోటో స్టూడియో, బేకరీలు, పిండిమిల్లులు, స్వీట్ షాపులు వంటి వివిధ రకాల యూనిట్లను డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కల్యాణ చక్రవర్తి, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఎల్డీఎం అసిస్టెంట్ కోఆర్డినేటర్ జయశ్రీ, డీపీఎం బంగారమ్మ, ఎస్.కోట, జామి మండలాల పరిధిలోని బ్యాంకు మేనేజర్లతో కలిసి నాబార్డు డీడీఎం పరిశీలించారు. వెలుగు శాఖ అందించిన తోడ్పాటు ద్వారా మహిళా వ్యాపారవేత్తలు ప్రారంభించిన యూనిట్లను పరిశీలించి వ్యాపార రంగంలో అడుగిడిన మహిళలను అభినందించారు. నెలకొల్పిన యూనిట్లకు వస్తున్న రా మెటీరియల్, అవుతున్న ఖర్చులు, ఆదాయం, తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని చేస్తున్న చెల్లింపుల అంశాల వంటివి అడిగి తెలుసుకున్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న సంకల్పం : జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ: ప్రజా సంక్షేమమే సంకల్పంగా రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ కంకణం కట్టుకున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హైస్కూల్ లో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల మండలంలో గల వాలంటీర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్ తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఏకైన ముఖ్యమంత్రి మన జగనన్న అని, ఎలాంటి ప్రచారాలు లేకుండా నిశబ్దవిప్లవంతో జననేతగా నిలిచారని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలన్నీ అసత్యాలని, ప్రజలకి అందుతున్న సంక్షేమ ఫలాలు ఏస్థాయిలో ఉన్నాయో బాగా తెలిసిన వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులే ప్రజలకు అపోహలు నమ్మవద్దని తెలియజేయాలన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహ నరెడ్డి సంకల్పం ప్రజా సంక్షేమమని, అందులో భాగమే వాలంటీర్లు గృహసారధుల వ్యవస్థ అని అన్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా అడుగులు వేసి, పార్టీని పూర్తి స్థాయిలో విజయం దిశగా ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అర్హత ఉండీ ప్రభుత్వ పథకాలు అందని ఒక్క వ్యక్తి కూడా రాష్ట్రంలో ఉండకూడదన్నదే మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఆశయమని, ఇందుకు అనుగుణముగా వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు డిసిసిబీ చైర్మన్ వి.వి చిన్న రామునాయుడు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మూకల కస్తూరి జడ్పిటిసి సేనాపతి అప్పారావు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరు జగన్నాథం వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వర రావు దాయిరి ముత్యాలమ్మ మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ప్రజా ప్రతినిధులు మరియు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో దివంగత కె.విశ్వనాథ్ సంస్మరణ సభ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : సీతం కళాశాలలో ఆదివారం ఇటీవల తుది శ్వాస విడిచిన కళాతపస్వి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత దర్శకులు నటులు పద్మశ్రీ పురస్కార గ్రహీత అయిన కె విశ్వనాథ్ కు సంస్మరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య వక్తలుగా అధికార భాషా సంఘం మాజీ సభ్యులు మరియు విజయభావన సమాఖ్య ప్రధాన కార్యదర్శి అయిన డాక్టర్ ఏ గోపాల్ రావు, ఆత్రేయ స్మారక కళాపీఠం వ్యవస్థాపకులు అయిన ఉసిరికుల చంద్రశేఖర్ మరియు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు అయిన సముద్రాల గురు ప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మొదటిగా కళాతపస్వి విశ్వనాథ్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. విద్యార్థినీ విద్యార్థులు విశ్వనాథ్ సినిమాల ,సినిమా పాటలను పాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు విశ్వనాథ్ గురించి చాలా చక్కగా మాట్లాడారు. అనంతరం కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి గొప్ప వ్యక్తుల గురించి తెలుసుకొని స్ఫూర్తిని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఇటువంటి సినీ దిగ్గజానికి కళాశాలలో నివాళులర్పించడం మా ప్రథమ కర్తవ్యం అన్నారు. ఆయన సినిమాలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను మరియు అనేక సామాజిక సమస్యలను ప్రధాన అంశంగా తీసుకొని నిర్మించారని అన్నారు. తదనంతరము ఉసిరికుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి మహనీయులు ఎందరికో ఆదర్శమని, అటువంటి గొప్ప వ్యక్తిని మనం కోల్పోవడం సినిమా పరిశ్రమకే కాక అందరికీ తీరనిలోటు అని ప్రస్తావించారు. సముద్రాల గురు ప్రసాద్ మాట్లాడుతూ విశ్వనాథ్ కి నాకు చాలా అనుబంధం ఉన్నదని, విశ్వనాథ్ జీవిత చరిత్రను రాశానని, ఆ పుస్తకాన్ని విశ్వనాథ్ చేతుల మీదుగా 2016లో ఆవిష్కరించామని ఆ తర్వాత ఆ పుస్తకం రివైజ్ చేసి మరల ఈ ఫిబ్రవరి 19వ తేదీన ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించాలనుకున్నామని ఇంతలోనే ఇలా జరిగిందని వివరించారు .విశ్వనాథ్ తీసిన సినిమాలు ఏదో ఒక సందేశాన్ని ప్రజలకు అందించేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి సాయి దేవా మణి, కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్యవేణి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జగనన్న ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ బొబ్బిలి పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణం రామన్నదొర వలస జగనన్న ఇల్లు నిర్మాణాలను పరి శీలించి లబ్దారులతో మాట్లాడారు. సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల మాట్లాడుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమం లో లబ్ధిదారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఎన్నికల సమయంలో నేను అధికారంలోనికి రాగానే ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నేనే పూర్తి నిర్మాణం పూర్తిచేసి మీ చేతికి ఇంటి తాళాలు ఇస్తామనిచెప్పిన హామీని పక్కనపెట్టి జగనన్న కాలనీలల్లో ఇల్లు కట్టుకోవాలంటూ లబ్ధిదారులపై ఒత్తిడి తేవడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. లిరోడ్లు,నీళ్లు, కరెంటు, లేకుండా లబ్ధిదారులు ఇల్లు కట్టేదెలా. అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం ఇచ్చే లక్షా 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోవని, పెరిగిన ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలకనుగుణంగా కనీసం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వమే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు .అలాగే ఫిబ్రవరి 6న జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నాకు లబ్దారులు అధిక సంఖ్యలో కదిలి రావాలని కోరారు.

నెల్లిమర్ల జనసేన అభ్యర్థి లోకం నాగమాధవి ఆద్వర్యంలో 'యువ కెరటం'

విశాలాంధ్ర-భోగాపురం : జగన్మోహన్ రెడ్డి చెత్త పాలనతో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి పోయిందని నెల్లి మర్ల జనసేన అభ్యర్థి లోకం నాగమాధవి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో ఆదివారం యువకెరటం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజికవర్గానికి చెందిన నాలుగు మండలాల యువత సుమారు 2000 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతీ యువకులను ఉద్దేశించి మాధవి మాట్లాడుతూ, ప్రభుత్వం అవినీతి మయమైందని వాపోయారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చాలా హామీలను ప్రకటించారు. అందులో ఏ ఒక్కటీ అమలు చేయలేదని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఇసుక ఉచితం అన్నారు. కానీ ఇప్పుడు ఇసుక కొనలేని పరిస్థితి నెలకొంది. మద్యపాన నిషేదం చేస్తానన్నారు, కానీ ఇప్పుడు ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహిస్తుందని వాపోయారు. రాష్ట్రం బాగుప డాలంటే నిస్వార్థ నాయకుడు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాల న్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ నూతన గృహ సారాధులకు కిట్లు పంపిణీ చేసిన ఎంపీ

విశాలాంధ్ర- చీపురుపల్లి: విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ ఆదివారం ఎంపీ కేంద్ర కార్యాలయంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకు నూతనంగా నియమితులైన గృహ సారధుకు కిట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), విజయనగరం జిల్లా వైసీపీయువజన నాయకులు వంశీకృష్ణ, శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనువాస్‌రావు, పట్టణ పార్టీ నాయకులు పతివాడ రాజారావు, ఇప్పిలి తిరుమల, కొసిరెడ్డి రమణ, సువ్వాడ అప్పలనాయుడు, పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదుపై విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ ఈ నెల 10వ తేదీ నుంచి 28 వరకు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు సమీక్ష సమావేశం పూసపాటిరేగ మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సమీక్షలో భాగంగా పంచాయతీకి కనీసం ఒక సభ్యత్వ నమోదు వాలంటీరు ఉండేటట్లు నియోజకవర్గానికి వంద మందికి తగ్గకుండా జనసైనికులకు అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.సభ్యత్వ నమోదు మూడవ విడత సభ్యత్వ నమోదు ప్రక్రియ క్షేత్ర స్థాయికి మరింత చేరువయ్యేలా తీసుకెళ్లబోతున్నామని మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు సమావేశంలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల, డెంకాడ, భోగాపురం పూసపాటిరేగ మండల అధ్యక్షులు పతివాడ అచ్చెన్నాయుడు, పతివాడ కృష్ణవేణి, వందనాల రమణ,జలపారి అప్పుడుదొర(శివ),మత్స్యకార విభాగ కార్యదర్శి కారి అప్పలరాజు, సీనియర్ నాయకులు బూర్లె విజయశంకర్, బలభద్రుని జానకీరామ్,రొంగలి కృష్ణ, అనిల్,బొమ్మలాట గురుమూర్తి,పిసిని నాగరాజు, ఇల్లా అప్పారావు,దుక్క అప్పలరాజు, రామరాజు, అదపాక చరణ్,అల్లాడ జగదీష్, పొన్నాడ శ్యామ్,మహంతి గౌరీశంకర్,గొర్లె రమణ,పిసిని కుమార్, చందక దివాకర్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలోని కుమిలి నుంచి రెల్లివలస వెళ్లవలసిన రోడ్లో ఆదివారం ఉదయం రెండు ద్వి చక్రవాహనాలు అతివేగంగా బలంగా ఢీకొట్టు కొనడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ముగ్గురు యువకులు లో ఒకరు అక్కడికి అక్కడే మరణించగా రెండో వ్యక్తి వైద్యం అందిస్తుండగా ఆసుపత్రిలో మరణించాడు. కురిని వెంకటేష్(16) తండ్రి రాజి నాయుడు. అనే వ్యక్తి కుమిలి నుంచి వస్తుండగా గేదెల పైన నాయుడు (25) తండ్రి రాజునాయుడు మద్దెల వినోద్ కుమార్ నో ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని రెల్లి వలస నుండి కుమిలి గ్రామం వస్తుండగా ఎదురెదురు వాహనాలు గుద్దుకొని ప్రమాదం జరిగిందని స్థానిక ఎస్సై నరేష్ వివరించారు కేసు దర్యాప్తు చేస్తున్నారు

నేడు గజపతినగరంలో టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర- గజపతినగరం : గజపతి నగరం మండల పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు మిగిలిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ నేడు ఉదయం 10:30 గంటలకు ర్యాలీ చేపడుతున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు అట్టాడ లక్ష్మీనాయుడు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె ఏ నాయుడు హాజరవుతారని తెలిపారు. కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : టీడీపీ

విశాలాంధ్ర-వంగర: రైతులు వద్ద నున్నటు వంటి దాన్యాన్ని టార్గెట్ తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రాజాం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ,వంగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుబెజ్జిపురపు త్రినాధులు డిమాండ్ చేశారు.అధివారం నాడు వారు విలేఖర్లతో మాట్లాడారు.రైతులు ఎన్నో,కష్ట, నష్టాలకోర్చి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన దాన్యాన్ని కొనుగోలు చేయటానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్క బెడుతున్నారని వీరు మండిపడుతున్నారు. తక్షణమే రైతుల పండించిన దాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో ప్రతీ గ్రామంలో రైతు ల పండించిన దాన్యాన్ని నామ మాత్రంగాకొంతమంది రైతుల దాన్యాన్ని కొనుగోలు చేసి,కొంత మంది రైతుల దాన్యం బస్తాలు కల్లాల్లోనే నెలలు కొలది దాన్యం నిల్వలు కనిపిస్తున్నాయని, కల్లాల్లోనే కాక పంట భూముల్లో వరి చేలు కనిపిస్తున్నాయని రైతులు తీవ్రంగా ఆందోళ చెందుతున్నా రని, అయిననూ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇటీవల కొప్పరవలస గ్రామానికి చెందిన ఒక రైతుకు చెందిన 43 బస్తాల దాన్యం పంట పొలానే కాలి బూడిదైన విషయం విదితమే.ఈసంఘట న జరిగిన నుండి కల్లాల్లో, పొలాల్లో ఉన్న ధాన్యం నిల్వలు పెట్టాలంటూ భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వం దాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

మిల్లర్ల మోసాలతో దగాపడుతున్న రైతన్న

తమ గోడు వినేవారే లేరా అంటూ వాపోతున్న వైనం..

విశాలాంధ్ర-తెర్లాం: అన్నంపెట్టే రైతన్నను మిల్లర్లు జలగల్లా పట్టిపీడిస్తున్న పరిస్థితి తెర్లాం మండలంలో చోటు చేసుకుంటుంది. ధాన్యం కొనుగోలులో జరిపిన అక్రమాలపై రైతన్నలు విలేకర్ల వద్ద వాపోయారు. ప్రభుత్వం ఒకపక్క రైతు భరోసా కేంద్రాలద్వారా క్వింటాకు రూ. 2040లు ధర నిర్ణయించినప్పటికీ ప్రయోజనం లేకుండాపోతుంది. క్వింటాకు ఒక్క గింజ కూడా ఎక్కువ తుయ్యకుండా రైతు పండించే పంటలు గిట్టుబాటు ధర కలిగించాలని రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతన్న ధాన్యం మిల్లర్లకు పంపించాలని ఆదేశాలున్నాయి. కానీ ఇక్కడ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు తుంగ లో తొక్కి క్వింటాకు 5 కేజీలు ఎక్కువ తూసి రైతుల దగ్గర ధాన్యం దోచుకుంటున్నారని రైతన్నలు వాపోతున్నారు. రైతు మిల్లుకు తీసుకెళ్తున్న ధాన్యం కంటే ఒక క్వింటా తక్కువ చేసి మిగిలిన ధాన్యానికే సొమ్ము చెల్లిస్తామని మిల్లర్లు చెబుతున్నారు. దీంతో రైతు ఒక క్వింటా ధాన్యం నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఒకపక్క రైతు భరోసా కేంద్రాలు చుట్టూ తిరిగి ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేకపోవడంతో మిల్లర్లు చెబుతున్న రేట్లకే నష్టపోతున్నామని తెలిసినా ధాన్యం అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక రైతన్న 20 టన్నులు ధాన్యం తీసుకువెళ్తే 21 టన్నులు ఉంటే కానీ 20 టన్నులకు జమకాదని క్వింటాలు 5 కేజీలు లెక్కల్లోనికి రావనీ అలాగే 21 టన్ను అయితేనే 20 టన్నులు నగదు మీ కాతాల్లో జమ అవుతుందని ఇక్కడ రైతు భరోసా కేంద్రాల ద్వారా మిల్లర్ల వద్దకు తీసుకువెల్తే ఇలాగే తుయ్యాలని రైతును మిల్లర్లు బెదిరిస్తే రైతు కష్టం 21 టన్ను దగ్గర 21 వెయ్యి పోయిందని, ఎండనక వాననక మా బిడ్డలు మేము పొలాల్లో మరిగిపోయి మా రక్తాన్ని చెమట గా మార్చి పండించే పంట మా కళ్ళముందే మాకు తెలిసినట్లు మిల్లర్లు మోసం చేసి పట్టుకు పోతుంటే మేమేం చేయాలంటూ వాపోతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇంకా 4 రోజులే సమయం ఉంది కనుక ఎవరు బాధలకు వారు రైతు దగ్గర ధాన్యం మిల్లర్లు దగ్గరకు తీసుకు వెళ్లి రెండు, మూడు రోజులు లైన్ లో ఉండి రాత్రి వేళల్లో పడిగాపులు కాసి మిల్లర్లు చుట్టూ తిరుగుతున్నామని, రైతులకు జరిగిన అన్యాయం ఇలాగే కనుమరుగైపోతుంది తప్ప న్యాయం జరిగేనా... మిల్లర్లు చేతుల్లో రైతన్న కష్టం గుర్తించేది ఎప్పుడు, న్యాయం జరిగేది ఎప్పుడు....ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిపెట్టి రైతులకు వచ్చే నగదు ద్వారా అయిన న్యాయం చేయాలని మండల రైతన్నలు కోరుతున్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానం చేయాలి : యుటిఎఫ్

విశాలాంధ్ర-బెలగాం : సిపిఎస్ రద్దు విదానాన్ని తీసుకు రావడానికి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టి తీర్మానం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీ మోహనరావు డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు కొరకు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆదివారం బెలగాం చర్చి జంక్షన్ వద్ద సంకల్ప దీక్షలను యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంకల్ప దీక్షలను జెఎసి చైర్మన్ జివిఆర్ఎస్ కిశోర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కొరకు అన్ని సంఘాలతో కలసి ఐక్య ఉద్యమం చేపడతామని, రద్దయ్యే వరకు పోరాటం చేస్తున్న యుటిఎఫ్ సంఘాన్ని ఈ సందర్భంగా అభినందించారు. సిపిఎస్ కు బదులు జిపిఎస్ (గ్యారంటి పెన్సన్ స్కీం) ను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నాన్ని తిప్పి కొడతామని, అవసరమైతే చలో అసెంబ్లీ అన్ని సంఘాలతో నిర్వహిస్తామని ఎస్. మురళీ మోహనరావు తెలిపారు. జిల్లా అధ్యక్షులు టి. రమేష్ మాట్లాడుతూ 5వ తారీఖు వచ్చినప్పటికీ ఇంతవరకు జీతాలు పడలేదని తెలిపారు. సిపిఎస్ విభాగం కన్వీనర్ ఎం. శంకరరావు మాట్లాడుతూ వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని, భవిష్యత్ లో సిపిఎస్ కుటుంబ సభ్యులతో కలసి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె. విజయకుమార్, యు. జ్యోతి, జిల్లా కార్యదర్శులు ఎన్. శ్రీను, ఎం. పైడిరాజు, గోవిందమ్మ, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బూర్జలో ఆయుర్వేద వైద్యశిభిరం

విశాలాంధ్ర- సీతానగరం: మండలంలోని బూర్జ గ్రామంలో ఆయుర్వేద వైద్యులు తెర్లి హేమాక్షి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంను నిర్వహించారు. సుమారు 80మంది రోగులకు తనిఖీలను చేసి ఆయుర్వేద వైద్యులు అందజేసారు. దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేద మందులు ఎంతగానో ఉపయోగ పడతాయని డాక్టరు హేమాక్షి చెప్పారు. యోగా ద్వారా మానవుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం గుర్చి వివరించారు. అయుష్ శాఖ ద్వారా అందజేస్తున్న వైద్య విధానం గుర్చి రోగులకు వివరించారు. ఆహారపు అలవాట్లు చేసుకోవాలని కోరారు. కోవిడ్ జాగ్రతలు కూడా ప్రతీఒక్కరు తీసుకుంటే చాలా మంచిదన్నారు. ఆయుర్వేద వైద్యంలో యోగాకూడా భాగమేనని తెలిపారు.

రూ. 17 కోట్లతో చురుగ్గా అంతర్ రాష్ట్ర రహదారి

పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అంతర్రాష్ట్ర రహదారి పనులు 17 కోట్ల రూపాయలతో చురుగ్గా నిర్మాణం చేపడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు శనివారం రాత్రి ఒరిస్సా సరిహద్దు నుంచి పార్థపురం మండల మీదుగా చినబొండపల్లి లో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే జాగారంతో కలిపి పరిశీలించారు. 30 ఏళ్ల మాగ్రామాల కలలను సహకారం చేస్తున్న సీఎం వైయస్ జగన్ , స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి మంత్రి వర్యులు పీడిక రాజన్నదొర కి చినబొండపల్లి, ఎమ్మార్ నగరం వెంకంపేట గ్రామాల ప్రజానీకం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ రోడ్డు విస్తరణ పనులను ఆనాడు తమ చేతులమీదుగా శంకుస్థాపన చేసుకుంటూ నేడు విస్తరణ పనులు దాదాపు 70శాతం పూర్తి చేసుకోవడంతో పాటు ఎంఆర్ నగరం, చినబొండపల్లి వెంకంపేట గ్రామాల ప్రజలు గత 30 ఏళ్ల కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ మరియు కాలువల నిర్మాణం పనులు వైసీపీ ప్రభుత్వం హయాంలో జరుగుతున్నా యన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపీపీ మధ్య శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథరావు, మూడు గ్రామాల సర్పంచులు గండి శంకర్రావు, ఎంపిటిసి బంకు రవికుమార్ తీళ్ళ కృష్ణారావు, వంగపండు త్రినాథ నాయుడు, బడే రామారావు లతో పాటుగా ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ ...!

కార్లకు స్టికర్లను అంటించిన డిప్యూటి సిఎం, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పార్వతీపురం శాసనసభ నియోజకవర్గంలో మానమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లును పలుకార్లకు అంటించే కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ఎమ్మెల్యే అలజంగి జోగారావులు చేపట్టారు. నియోజకవర్గంలో గృహసారదుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం మాట్లడుతూ రానున్న 2024ఎన్నికలలో ఇదే స్లోగన్ తో వెళ్ళడానికి పార్టీ తగు చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. 2024 ఎన్నికలలో వైసీపీ 175 స్థానాలు చేజిక్కించుకొనేందుకు కన్వీనర్లు, గృహసారథులు పాత్ర కీలకమైందని తెలిపారు. పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలో పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యేఅలజంగి జోగారావు సారధ్యంలో ఏర్పాటుచేసిన "మానమ్మకం నువ్వే జగన్ కార్ ప్రచార స్టికర్లను" రాష్ట్రంలోనే తొలిసారిగా పార్వతీపురం నియోజకవర్గంలో ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మనసులో ఉన్నమాటతో పాటు రాష్ట్ర ప్రజలు అందరినోట 2024 సాదారణఎన్నికల్లో 175 కి 175స్థానాల్లో కూడా ఘనవిజయం సాధించేందుకు అందరం కలిసి కట్టుగా కృషిచేయడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈ ప్రచార స్టిక్కర్లను మనవాహనాలకు అంటించి మరింత విస్తృత ప్రచారం చేసే దిశగా పార్వతీపురం నియోజకవర్గం ముందడుగు వేసిందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీకి వారదులు గృహసారథులు

విశాలాంధ్ర-పార్వతీపురం: వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రతీ వాలంటీర్ పరిదిలో ఇద్దరేసి చొప్పున నియామకం చేసిన గృహ సారథులు పార్టీకీ వారదులని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు.పార్వతీపురం విచ్చేసిన ఆయన స్థానిక ఎమ్మెల్యే జోగారావుతో కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,వ్యక్తిగతంగా లబ్ధిదారులకు అందజేస్తున్న పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల వారందరికీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. వారితో పాటు నియోజక వర్గ నేతలు పాల్గొన్నారు.

హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలి : టీడీపీ నాయకులు కృష్ణబాబు

విశాలాంధ్ర-కురుపాం: ఎస్సీ, ఎస్టీ ,బిసి వసతి గృహాలలో చదువుచున్న విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచకపోవడం దారుణమని కురుపాం నియోజకవర్గం తెలుగు దేశం నాయకులు నందివాడ కృష్ణబాబు అన్నారు. ఆదివారం ఆయన కురుపాం లో మాట్లాడుతూ ఎప్పుడో 2018 సం:లో ఇచ్చిన 3,4 వ తరగతులు కు రూ:1000/ లు,5,10 వ తరగతులు కు రూ : 1250/ లు, ఇంటర్మీడియట్ కు రూ : 1400/లు మెస్ చార్జీలు ఇప్పటికీ కొనసాగించడం చాలా దారుణమని .కృష్ణబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అసలే కరోనా వల్ల నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న పరిస్థితుల్లో వసతి గృహ సంరక్షకులు విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయాలు కల్పించలేక పోతున్నారని, దీనివలన విద్యార్థులు నిరాశ నిస్పృహలతో చదువులు కొనసాగిస్తున్నారని వాపోయారు. గత ప్రభుత్వం లో విద్యార్థులకు ప్రతీ సంవత్సరం సరిపడా నోట్ బుక్స్ సరఫరా చేసే వారని, అదేవిధంగా కాస్మోటిక్స్ చార్జీలు ప్రతీ నెలా పంపిణీ చేసేవారు, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.వెంటనే మెస్ చార్జీలు పెంచి, కాస్మోటిక్ చార్జీలు కూడా వేంటనే విద్యార్థులకు ఇవ్వవలసినదిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలి

విశాలాంధ్ర-సీతానగరం: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమాలను పాటించి వాహనాలను నడపాలని ఇంచార్జి ఎస్ఐ ఎన్. పవన్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక హనుమాన్ కూడలి వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా ద్విచక్ర వాహనాన్ని నడిపేవారు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోనడిపే వారు నిర్మిత ప్రయాణికులతో ప్రయాణం చేయాలని కోరారు. మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదుచేస్తామని చెప్పారు. మైనర్లు వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తల్లిదండ్రులు మైనర్లయిన వారిపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.సీతానగరం వంతెనపై ట్రాఫిక్ నియంత్రణకు జిల్లా ఎస్పీ, ఉన్నతాదికారుల ఆదేశాలమేరకు సిబ్బందిని నియమించామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి పూట గస్తీ కూడా ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఆయనతోపాటు ఏ.ఎస్ఐ లంక శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ వాసుదేవరావు, కానిస్టేబుల్లు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో ముమ్మరంగా వాహన తనఖీలు

విశాలాంధ్ర-సీతంపేట: మండలం కుడ్డపల్లి జంక్షన్ వద్ద ఆదివారం వాహన తనిఖీలను సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠారావు ఆధ్వర్యంలో పోలీసు బృందం తనిఖీలు చేశారు. వాహనాలకు సంబంధించి రికార్డ్స్ మరియు మన్యం ప్రాంతం నుండి అక్రమంగా నాటుసారా, ఖైనీ, గుట్కాలు తరలింపు వంటివి చేస్తున్నారని అనుమానంతో వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వాహనాలకు సంబంధించి సరైనటువంటి రికార్డ్స్ చూపించిన వారికి ఫైన్ వేయటం జరిగిందని తెలిపారు.

పాలకొండ పట్టణంలో డీఈవో పర్యటన

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి డీఈవో పి. బ్రహ్మాజీరావు ఆదివారం పర్యటించారు. ముందుగా పెద్దకాపువీధి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఎన్ఎంఎంఎస్ పరీక్షలను పరిశీలించారు. పరిక్షా కేంద్రానికి ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని అడిగితెలుసు కున్నారు. 187 మందికి 183 మంది విద్యార్థులు హాజరయ్యారని హెచ్ఎం తెలిపారు. అనంతరం నాడు-నేడు పనులను పరిశీలించారు. అలాగే పోస్ట్ఆఫీస్ రోడ్డులో గల బాలికోన్నత పాఠశాలను పరిశీలించారు. ఆయనతో పాటు హెచ్ఎం జామి రవి, గుడ్ల రేణుకాదేవి తదితరులు ఉన్నారు.

ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆర్థికస్వావలంబనే లక్ష్యంగా పేదలకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుందని ఆ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు వాలంటీర్ల ద్వారా అంద జేయటం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఆదివారం అరసాడ గ్రామంలో 183వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను వారి గడప వద్దనే కలుసుకుని వారందరికీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకుని వారిలో ఇంకా అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందకుంటే వారి వివరాలు అధికారులు నమోదు చేయించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోమని ఆదేశించి అర్హులకు రానున్న కాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, బెవర హేమలత, మండల పార్టీ అధ్యక్షులు పి మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ పోల సుజాత రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు గుల్ల ప్రభావతి, గంట నారాయణరావు, అలజంగి రాజ్ మోహన్, శంభాన గౌరీస్వరి భాస్కరరావు, గులిపిల్లి మురళీ, సర్పంచ్లు రంబా శ్రీనివాసరావు, రెడ్డి విజయ, కురిటి వెంకటరమణ, కురిటి మోహనరావు, అలజంగి సుందర రావు, నగిరి పాపారావు, బొత్స సత్యనారాయణ, గంట సింహాచలం, యామల గౌరమ్మ జానయ్యా, పిఎసియేస్ చైర్మన్ గోళ్ళు పకీరు నాయుడు, జేసిఎస్ కన్వీనర్ గంట్యాడ శ్రీరాములు నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు బండారు సత్యన్నారాయణ మూర్తి, అక్కేన యల్లంనాయుడు, తప్పేట ప్రసాద్, గుల్ల లక్ష్మణ రావు, సత్యవరపు వాసుదేవరావు, గుడుపూరు గంగయ్య, గుడివాడ జగన్, పాలూరి నారాయణరావు, గులుపిల్లి కృష్ణమోహన్, మండల ఎస్ఐ, ఎలక్ట్రికల్ ఏఈ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాడుదమా స్వేచ్ఛాగీతానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం

రచయితకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం: ప్రముఖ కథారచయిత గంటేడ గౌరు నాయుడు రాసిన "పాడుదమా స్వేచ్ఛాగీతం" అనే దేశభక్తి గీతానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో శనివారం స్థానం లభించడంపట్ల స్నేహకళాసాహితీ, రెడ్ క్రాస్ సొసైటీ, అమ్మా సేవాసంస్థ సభ్యులు, పలువురు రచయితలు హర్షంవ్యక్తం చేశారు. ఇంకో విశేష మేమిటంటే ఇదేగీతాన్ని 2022లో మహారాష్ట్ర ప్రభుత్వం 9వతరగతిలో మొదటి పాఠ్యాంశంగా చేర్చి బోధన చేస్తుంది.అటువంటి ఉత్తమ కథా రచయత మన మన్యంజిల్లాకు చెందిన వాడు కావడం ఎంతో గర్వకారణమని వారంతా కొనియాడారు. కథ, కవిత్వం, పాట, పద్యం... అన్ని ప్రక్రియల్నీ సమర్థవంతంగా నిర్వహించగలిగిన గంటేడ గౌరు నాయుడు మాస్టారు మన్యంజిల్లాలోని కొమరాడ మండలం దళాయిపేట గ్రామానికి చెందినవాడు. గిరిజన సంక్షేమ శాఖలో మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయునిగా సేవలు అందించి ప్రస్తుతం విశ్రాంత జీవితాన్ని మన్యంజిల్లా కేంద్రంలో ఉంటూ సాహిత్య అభివృద్ధికీ నిరంతరం కృషి చేస్తున్నారు. కురుపాంలో "స్నేహ కళాసాహితీ" ని స్థాపించి ఉత్తరాంధ్రనుంచి ఎందరో కవుల్నీ, కథకుల్నీ తయారు చేసిన ఘనత మాస్టారుదే. ఆయన రచనలను స్నేహా కళాసాహితీ . ప్రచురణ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయన్ను అభినందించిన వారిలోరామకృష్ణ (శాంతి), మంచుపల్లి శ్రీరాములు,జగదీష్,రవీంద్ర,చింతా,సిరికి, పల్ల, గోరా తదితరులున్నారు. వారితో పాటు జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు గంటేడ సోమేశ్వర రావు, చిన్నంనాయుడుసభ్యులు బడే.శ్రీరాములు,భవిరిపూడి.శ్రీరామమూర్తి నాయుడు, శీలంకి త్రినాథరావు,అడివి నాయుడు, గొర్జి.దాలినాయుడు బి.తిరుపతిరావు, తిరుపతిరావు, సిరికి. త్రినాథరావు, గంగు నాయుడు,బి గౌరునాయుడు, శేషగిరి రావు, సర్వేశ్వరరావు, కృష్ణారావు తదితరులు ఉన్నారు. ఆయన స్వగ్రామం దళాయిపేటనుండి, వివిధ దూర ప్రాంతాల నుండి ఎంతోమంది ఆయనకు ఫోన్లు ద్వారా అభినందనలు తెలిపారు.

ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రతి విద్యార్థి ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ అన్నారు. చీపురుపల్లి రామాజంనేయ ఆంధ్రప్రదేశ్ బాలుర వసతి గృహం ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం. మరియు జీవిత లక్ష్యం పై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ విద్యార్థులు తదువుమీద దృష్టి పెట్టాలని, నిశ్చయమైన అలోచనలతో మీ మనసమస్సును ప్రభావితం చేయడం మీరు విజేతలు అవుతారనే నమ్మకం వంటే మీకు విజయాన్ని ఇస్తుంది విజయం సాధించలేకపోయాననే భావన మిమ్మల్ని ఓడిపోయిన అనుభూతి ని కలిగిస్తుంది అలాగే చెడు వ్యసనాలకు భానిస కాకుండా మంచి పుస్తకాలను చదవటంవల్ల మీలో మేధోశక్తి పెరుగుతుంది అలాగే నిరంతరం కష్టపడి తత్వం వుండాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కైరీయర్ గైడెన్స్ పుస్తకాలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో, నవభారత్ యువజన సంఘం అధ్యక్షులు హరి, విద్యార్థులు పాల్గొన్నారు

మహా శివరాత్రికి పుణ్యగిరి వాకర్స్ క్లబ్ ద్వారా 5వేల మందికి పులిహోర, మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎస్.కోట పట్టణ శివారు పుణ్యగిరి కొండకు విచ్చేసే 5వేల మంది భక్తులకు పుణ్యగిరి వాకర్స్ క్లబ్ ద్వారా పులిహెూర, మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు వాకర్స్ క్లబ్ గౌరవ సలహాదారు ఏ.మల్లేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు బుగత వెంకటేశ్వరరావు, డబ్ల్యు.ఎస్.శర్మ, కోశాధికారి సీహెచ్.సుబ్బారావు, ఉపాధ్యక్షులు రాయవరపు అప్పలనాయుడు, మోపాడ వెంకటరమణ తెలియజేశారు. పట్టణంలోని పుణ్యగిరి వాకర్స్ క్లబ్ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో మల్లేశ్వరరావు మాస్టారు మాట్లాడుతూ పుణ్యగిరి వాకర్స్ క్లబ్ సభ్యులంతా ఈ నెల 19న పుణ్యగిరి కొండ పైన శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విచ్చేసే భక్తులకు పులిహెూర, మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: పురపాలక సంఘం పాత బొబ్బిలి జంక్షన్లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ట మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ మహెూత్సవాలకు ఆదివారం స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరయ్యారు. ముందుగా ప్రతిష్ట మహెూత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగికి పాత బొబ్బిలి 1వవార్డు కౌన్సిలర్,మరియు యువ సంకల్ప అసోసియేషన్ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు.అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆయన వెంట ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, 1వ వార్డ్ కౌన్సిలర్ చోడగంజి రమేష్ నాయుడు,మాజీ కౌన్సిలర్ చోడగంజి సత్యవతి, అడ్వకేట్ రుంకాన ప్రసాద్,తదితరులు హాజరయ్యారు.

యంగ్ స్టార్ స్పోర్ట్స్ క్లబ్ ద్వారా గిరిజనులకు దుప్పట్లు, బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : యంగ్ స్టార్ స్పోర్ట్స్ క్లబ్ ద్వారా పేద గిరిజనులకు దుప్పట్లు, బట్టలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యంగ్ స్పోర్ట్స్ క్లబ్ కోచ్, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చాపా రామచంద్రరావు మాట్లా డుతూ ఇప్పటి వరకు 55 గిరిజన, ఆదివాసీ గ్రామాలు, మారుమూల తండాల్లో వైద్య శిబిరాలు, విద్యపై అవగాహన వంటి సేవా కార్యక్రమాలతో పాటు చీరలు, బియ్యం, కాయగూరలు, చెప్పులు, పుస్తకాలు, దుప్పట్లు, బట్టలు వంటివి పంపిణీ చేసామని తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అన్నారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు కోటీశ్వరుడు కానక్కర్లేదని, పేదలకు సేవ చేయాలనే సంకల్పం ఉంటే చాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-సీతంపేట: మండలానికి చెందిన నారీశక్తి అవార్డు గ్రహీత, తెలుగుదేశం నాయకురాలు పడాల భూదేవి తెలుగుదేశం పార్టీ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని అందరూ కలిసికట్టుగా నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపుకు కృషి చేయాలని కోరుతూ ఆదివారం శంభం పంచాయతీ బొక్కిడిగూడ గ్రామం సందర్శించి సవర సిమ్మయ్య మాజీ సర్పంచ్ తో కలసి మద్దతు ఇవ్వమని, అందరం కలసి ముందుకుపోదామని కోరారు. వైసీపీ ప్రభుత్వం దుర్మార్గాలను వివరిస్తూ, ఈ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచటం వలన గ్రామాల్లో చదువుకున్న అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవు, జీవో నెంబర్ 3 రద్దు, కొండపోడు పట్టాలు కల్పించకపోవటం చాలా దారుణమని, ఉపాధి లేక వలసలు పోతున్నారని, నిత్యవసర ధరలు పెరుగుదలతో పేద మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో నిమ్మక ప్రసాద్, మాజీ ఎంపీపీ సవర కుంపి, సవర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బోరు బావిని ప్రారంభించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కెంగువ గ్రామంలో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి ఎద్దడి నివారణకు వైసిపి నాయకులు లంక గణేష్ విద్యుత్ మోటార్ తో పనిచేసే బోరుబావిని ఆదివారం ప్రారంభించారు. ఈ బోరు బావి ద్వారా గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పేదలకు నిత్యవసర సరుకులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ పోలీస్ స్టేషన్లో పని చేయుచున్న వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ కే.కృష్ణమూర్తి కొమరాడ మండలంలోనీ మర్కొండపుట్టి గ్రామంలో పేద మహిళలకు పేద మహిళ వృద్ధులకు రగ్గులు దుప్పట్లు, స్టీల్ గ్లాసులు అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రవీంద్ర బోనెల ఆనంద రావు , బోనేల పోలయ్య, దొంకడ ప్రంజీత్ , శ్రీను, వార్డు సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మాస్టర్ బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లా క్రీడాకారులు విజయభేరి

విశాలాంధ్ర, శృంగవరపుకోట : కడప జిల్లా ప్రొద్దుటూరు లో ఈనెల 2 నుండి 5వ తేదీ ఆదివారం వరకు జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ బాడ్మింటన్ పోటీలలో 35,40,50 పురుషుల సింగిల్స్ లో విజయభేరి మ్రోగించారని పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు.35 విభాగంలో మొహమ్మద్ ఖాళీలుల్ల (అస్లాం) ద్వితీయ, 40 విభాగంలో ఎమ్.శ్రీను (ద్వితీయ), ం50 విభాగంలో ద్వితీయ స్థానాలు సాధించి మార్చిలో జరగబోవు జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ టీముకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు పొద్దుటూరు నుండి తెలియ జేసారు. గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్ర బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సింగమ్ భాస్కరరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయిన క్రీడాకారులను జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు, డాక్టర్ వి.ఎస్. ప్రసాద్, ఎమ్.కె.బి శ్రీను, కార్యదర్శి కుసుమ బచ్చన్, నున్న సురేష్, ఎస్.కోటకు చెందిన డాక్టర్ ఎస్.వి. సత్యశేఖర్, ఆనల రమేష్, ఆనల మోహన్ లు ఫోన్ ద్వార క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాక్షించారు.

గౌరునాయుడు మాస్టర్ కు అభినందనలు

విశాలాంధ్ర- పార్వతీ పురం రూరల్ : ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరు నాయుడు మాస్టర్ రచించిన దేశభక్తి గీత"పాడుదమా స్వేచ్ఛా గీతం" పాట తెలుగు "గిన్నీస్ బుక్ "లో చోటు సంపాదించిన నేపథ్యంలో గౌరు నాయుడు మాష్టర్ కు జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా శాఖ తరుపున ఆదివారం ఆర్.రత్న కుమార్డి చంద్రమౌళి పి.రంజిత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు మాట్లాడుతూ మరిన్ని పదవులు అలంకరించాలని విషయాలు సాధించాలని కోరారు.

యువ క్రీడాకారుల ప్రోత్సాహానికి తాను ముందుంటా : కోలగట్ల

యువతకు శిక్షణ ఇచ్చి సహకరించినందుకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: నగరంలో రాజీవ్ స్టేడియంలో క్రీడాకారులతోపాటు, యువతకు కావాల్సిన క్రీడా వసతులు ఏర్పాటు చేసేందుకు, తాను ఎప్పుడు ముందు ఉంటానని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం నగరంలోని రిటైర్డ్ ఆర్మీ జవాన్ దాసరి రామారావు నేతృత్వంలో రాజీవ్ స్టేడియంలో ఉచితంగా దేహదారుఢ్య శిక్షణ పొందిన 75 మంది యువత లో 74 మంది యువత ఇటీవల రైల్వే ఉద్యోగ పోటీ ప్రవేశపరీక్షలలో అర్హత సాధించారు. ఈ నేపథ్యం లో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మరియు ఇన్స్ట్రక్టర్ దాసరి రామారావు నేతృత్వంలో ఆదివారం వీరంతా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిని తన నివాసంలో కలిశారు. పుష్ప గుచ్ఛమిచ్చి, శాలువా కప్పి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. యువతను ప్రోత్సహించి దేహదారుఢ్య శిక్షణకు అన్ని విధాలా సహకరించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత విద్యకు క్రీడారంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని స్టేడియంలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. యువతకు దేహ దారుఢ్యంలో ఉచితం గా శిక్షణఇచ్చి, వారిని పోటీ ప్రవేశ పరీక్షలకు పంపి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తున్న దాసరి రామారావు ఎంతైనా అభినందనీయుడన్నారు. ఆర్మీలో పనిచేసిన అనుభవంతో దేహదారుఢ్యం లో మెలకువలను యువతకు నేర్పించడం, రైల్వే పోటీ ప్రవేశ పరీక్షలో 74 మంది కి ఉద్యోగాలు రావడం చరిత్రలో అరుదైన విషయమని అన్నారు. ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంగా యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా, సన్మార్గంలో నడిచే విధంగా రామారావు చేస్తున్న కృషి ఇతరులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఫిట్నెస్ ఇన్స్ట్రక్టర్ దాసరి రామారావు మాట్లాడుతూ యువతకు శిక్షణ ఇచ్చేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ముందుకు వచ్చి అన్ని విధాల సహకరించినందుకు ధన్యవాదాలు తెలియ జేశారు. యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు తాను రాజీవ్ స్టేడియంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోటీ ప్రవేశ పరీక్షలు లో అర్హత సాధించిన 74 మంది యువత పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి-ఉమాదేవి కళ్యాణం

ఘనంగా శివునికి లక్ష బిల్వార్చన ప్రత్యేక పూజ

విశాలాంధ్ర- శృంగవరపు కోట: దేశంలో రెండవ కాశీగా పేరుగాంచిన ఎస్. కోట పుణ్యగిరి క్షేత్రంలో శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి-ఉమాదేవి కళ్యాణం ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం వేకువజాము నాలుగు గంటల నుంచి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, ఈఓ నాగేంద్ర, ధర్మకర్తల ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం జరిగింది. అనంతరం శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం, లక్ష బిల్వార్చన ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకుడు లట్టాల మణిశర్మ, సంతోష్ శర్మల ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణోత్సవానికి ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్, ప్రస్తుత డైరెక్టర్ గార్లపాటి సత్యసాయి, అనురాధ దంపతులు శివపార్వతుల కళ్యాణకర్తలుగా వ్యవహరించారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. లక్ష బిల్వార్చన, స్వామి-ఉమాదేవి కళ్యాణోత్సవ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు, ట్రస్టు బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటున్నారు

మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతిపురం రూరల్: ఓటమి భయంతోనే లోకేష్ లోకేష్ పాదయాత్రను వైసిపి ప్రభుత్వం అడ్డుకుంటుందని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర 100 కి.మీ పూర్తయితేనే వైసీపీ నేతల ప్యాంట్లు తడుస్తున్నాయని జగన్ రెడ్డికి తొత్తుల్లులా వ్యవహరిస్తున్న పోలీసులు ఖాకీ దుస్తులు వదిలి ఖైదీ దుస్తులు ధరించక తప్పదు అని అన్నారు. నారా లోకేశ్ పాదయాత్రకు రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజాధరణ చూసి తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న జగన్ కి ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయన్నారు. పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేశారు అనుమతున్నా సరే మూడు వాహనాలు సీజ్ చేశారు, బహిరంగ సభ జగగకుండా ఆపేశారు డీఎస్పీ సుధాకర్ రెడ్డి నాయక త్వంలో పోలీసులు యువగళం వాలంటీర్లపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అన్నారు నిభంధనలు ఉల్లంఘించారంటూ లోకేష్ తో పాటు అమర్నాథ్ రెడ్డి, పులివర్తి నాని, ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి తదితర నేతలపై 353,290,188,341, ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారన్నారు. గతంలో జగన్ పాదయాత్రకు అన్ని అనుమతిలిచ్చి పాదయాత్ర సజావుగా జరిగేలా చంద్రబాబు నాయుడు సహకరించారు. చట్టాన్ని ఉల్లంఘించి, రాజ్యాంగాన్ని దిక్కరించి జగన్ రెడ్డికి వంత పాడుతున్న పోలీసులకు మేం ఒక్కటే చెబుతున్నాం. రోజులన్నీ ఒకేలా ఉండవు, తప్పులు చేస్తున్న పోలీసుల ఖాకీ దుస్తులు వదలి ఖైదీ దుస్తులు ధరించే రోజు తొందర్లోనే ఉందన్నారు. నిన్న పాదయాత్రలో మా కార్యకర్తలపై దాడులు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి, పాదయాత్ర ఇక నుంచి సజావుగా జరిగేలా చూడాలని డీజీపికి కోరుతున్నామన్నారు. జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే లోకేశ్ పాదయాత్రను విజయవంతం చేస్తామన్నారు.

నాసిరకం వేరుశనగ విత్తనాలు - గగ్గోలు పెడుతున్న రైతన్నలు

రైతు సంఘం నాయకులను ఆశ్రయించిన రైతన్నలు.

విశాలాంధ్ర-వేపాడ : పభుత్వం రబీ సాగులో రైతు సాగు చేసేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేసిన వేరుశనగ విత్తనాలు నాటక, ఒకవేళ నాటిన చనిపోతుండటంతో రైతన్నలు గగ్గోలు పెడుతున్నారు. ఇది ఇలా ఉంటే ప్రతి బస్తాలను సుమారు నాలుగు ఐదు కేజీల వరకు కొవ్వు రాళ్లు కలిపి ఉండడంతో విత్తనాలు కూడా సాలీ చాలనట్టు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగ విత్తనాలు లో నాణ్యత లోపించడం వలన 80 శాతం వరకు , నాటకుండా పోయాయని కొత్తవలస మండలానికి చెందిన నిమ్మలపాలెం గ్రామానికి చెందిన రైతులు , రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనం పెట్టేందుకు దుక్కులు ఎరువులకు పెట్టుబడి పెట్టి రబీ వేరుశనగ సాగుతో లాభాలు పొందవచ్చు అని , ఆశపడ్డ తమకు నిరాశ మిగిలిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు సంక్షేమం పేరు పెట్టి రైతుకు ప్రభుత్వపరంగా నాశరక మైన వేరుశెనగ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడం రైతులను నట్టేట ముంచడమేనని గొల్లుమంటున్నారు. అధికారులకు మొరపెట్టుకున్న కనీసం స్పందించకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతు సంఘ నాయకులను ఆశ్రయించినట్లు రైతులు తెలిపారు. రైతు నష్టాలపై పరిశీలన చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుడు , చల్లా జగన్ , మాట్లాడుతూ వేరుశనగ వేసి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి అప్పారావు రైతు సంఘం నాయకులు కొంప రామకృష్ణ తో పాటు నిమ్మలపాలెం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు గాలికి ..

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రజా సమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పాలకొండ లో బిజెపి విస్తృత స్థాయి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగిందన్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఎమ్మెల్సీ మాధవ్ హాజరయ్యారన్నారు బిజెపిని మరింత బలోపేతం చేయడానికి దిశ నిర్దేశం చేశారన్నారు రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటూ పడిపోయిందన్నారు. అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.. ముఖ్యంగా ఉద్యోగులకు ఒకటో తేదీ నాటికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటే పరిపాలన ఏవిధంగా కొనసాగుతుందో అర్థమవుతుందని తెలిపారు. నిత్యవసర ధరలు. ఆకాశాన్ని అంటున్నాయని పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలు జీవనోపాధి కష్టతరంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రజా ఆమోదయోగ్యమైన పరిపాలన కొనసాగించాలని కోరారు.

చదువుతోనే విజ్ఞానం...

విశాలాంధ్ర-పార్వతిపురం రూరల్: చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని గరుగుబిల్లి శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు అన్నారు. ఆదివారం గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు విద్యార్థులతో పుస్తకాలను చదివించి మహాత్మా గాంధీ జీవిత చరిత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించడానికి నిత్యం పుస్తకాలు తో చదువుతూ ఉండాలన్నారు. కథలు, రచనలు, దేశభక్తి నాయకుల చరిత్రలు, శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకములు చదవడం వల్ల విజ్ఞానం కలుగుతుందన్నారు. విద్యార్థులు నిరుద్యోగ యువత నిత్యం పుస్తకాలు చదివినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. గ్రంథాలయంలో వీటన్నింటిని సంబంధించి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విధంగా సద్వినియోగం చేసుకోవడం వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చని దీంతో ఆర్థికంగా సామాజికంగా ఎంతగానో అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని తెలిపారు.

ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విశాలాంధ్ర-బెలగాం : స్థానిక సుందరయ్య భవనంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతులు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మునాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు రెడ్డి రమణమూర్తి, యమ్మల మన్మధరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంపదనంతా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు దోచిపెడుతుందని దేశ ప్రజలపై మరింత పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో సామాన్య ప్రజలు, మధ్యతరగతి పేదలు జీవించలేని పరిస్థితి ఉందని అన్నారు. దేశ నవరత్నాలుగా పేరుగాంచిన ప్రభుత్వ రంగ సంస్థలను కోట్లాదిమంది పైసా పైసా కూడబెట్టుకున్న ఎల్ఐసి ని, ప్రభుత్వ బ్యాంకులు, రైల్వే, ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ కేంద్ర ప్రభుత్వం బిజెపి బరితెగించి ప్రభుత్వ రంగ ఆస్తులను కార్పొరేట్లకు తెగ నమ్ముతుందని, కార్మిక హక్కులను కాల రాస్తుందని, నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి ఉద్యోగస్తులకు కార్మికులకు బ్రతుకులేకుండా చేస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేదని, నల్ల చట్టాలు రద్దు చేయాలని రైతులు వీరోచితంగా పోరాడారని ఆ పోరాటంలో బిజెపి వందలాది మంది రైతుల ప్రాణాలను బలితీసుకుందన్నారు. ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తూ కేంద్ర బడ్జెట్ లో భారీ కోత విధించిందని, కౌలు రైతుల హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. బిజెపి ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేసిందని, ప్రత్యేక హెూదా విభజన చట్టం హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదని కావున సమస్యల పరిష్కారం కోసం దేశ రక్షణ కోసం ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరుగు మహా ప్రదర్శన పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సమావేశం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ఇందిర, సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ, రాము, అప్పలస్వామి, జ్యోతి, సరళ, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ...

ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో వేతనాలు చెల్లించాలి : సీపీఎం

విశాలాంధ్ర-బొబ్బిలి : ప్రభుత్వ రంగ సంస్థలు, వివిధ విశాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు సకాలంలో వేతనాలు, పెన్షన్స్ చెల్లించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పి.శంకరరావు డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్స్ సకాలంలో చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతినెల వేతనాలు సకాలంలో చెల్లించడం లేదన్నారు. అద్దెలు చెల్లించుకోలేక, అప్పులకు వడ్డీలు చెల్లించలేక, వైద్యానికి డబ్బులు లేక ఉద్యోగులు, పెన్షనర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

బ్యాంకు రుణాలు తీసుకున్న వారు సకాలంలో రుణాలు చెల్లించకపోవడంతో అధిక వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ విధానాలు వలనే సకాలంలో వేతనాలు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు, పెన్షనర్స్ కు సకాలంలో వేతనాలు, పెన్షన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. ఆయనతో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం, నాయకులు ఎ. సురేష్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డ్ గ్రహితకు రోటరీ క్లబ్ ఘన సత్కారం

విశాలాంధ్ర-బొబ్బిలి : గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇటీవల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యురాలుగా ప్రశంసా అవార్డును అందుకున్న స్థానిక సిహెచ్ సి పి పి యూనిట్ వైద్యాధికారిణి డాక్టర్ సంతోషి, డాక్టర్ రామ్ నరేష్ దంపతులను ఆదివారం శ్రీ రామ చంద్ర వైద్య శాల నందు బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు, కార్యదర్శి శ్రీ హరి, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్ జీ శ్రీనివాసరావు, కారుణ్య ఫౌండేషన్ చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె విక్టర్ లు దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగాజె సి రాజు మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్య పరిరక్షణకుమరెంత కృషి చేసిమరెన్ని అవార్డ్స్ ను పొందాలని కోరారు.

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ తెలియజేయాలి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు. ఆదివారం బొబ్బిలి పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొబ్బిలి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీవీ5 ఆంధ్రజ్యోతి, వంటి ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలంటే సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, బొబ్బిలి నియోజకవర్గ వైసిపి యువ నాయకులు శంబంగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు.ఆదివారం అరసాడ గ్రామంలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం, 21.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకొచ్చే లక్ష్యంతో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి, స్థానికంగానే ఉద్యోగులను నియమించి, కార్యక్రమాలలో మండల జెడ్పీటీసీ సభ్యులు అలజంగి రవి కుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీలు వెలిది సాయిరాం, బేవర హేమలత, వాలంటీర్లు, పాల్గొన్నారు.

నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నియామకం

కొందరికి మోదం...మరికొందరికి ఖేదం

విశాలాంధ్ర-విజయనగరం: నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ గా కర్రోతు బంగార్రాజును నియమిస్తూ ఆ పార్టీ అధి ష్టానం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కర్రోతుకు నియోజక వర్గ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన అనుయాయులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో భోగాపురం నియోజక వర్గ పరిధిలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయడం లో బంగార్రాజు కీలకంగా వ్యవహరించారు. తనదైన బాధ్యతను భుజానికెత్తు కున్నారు. యువనేతగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్న తమ నాయకునికి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలప్పగించడం సమంజసమేనని కర్రోతు అభిమాను లంటున్నారు. అయితే అదే సమయంలో సీనియర్ నేతలకు ఇన్‌ఛార్జ్ నియామకంలో అధిష్టానం తీసుకున్న నిర్ణయం మింగుడుపడడం లేదు. మాజీమంత్రి, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించిన పతివాడ నారాయణస్వామి కూడా తాజా పరిణామాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయానుభవం కలిగిన నేతగా, నియోజక వర్గంలో పార్టీకి అండగా నిలిచిన తనకు ఇన్‌ఛార్జ్ నియామక సమాచారం కూడా ఇవ్వలేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నెల్లిమర్ల నియోజక వర్గంలో నెల్లిమర్లతో పాటు పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాలున్నాయి. ఈ మండలాల నుంచి అధిష్టానం ఆశీస్సుల కోసం ఎదురుచూసిన ఆశావహులు మండాలానికి ఒక్కరైనా ఉన్నారన్నది అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే చాలాకాలం వరకు ఇన్‌ఛార్జ్ నియామకంపై నిర్ణయాన్ని తీసుకోలేదు.అయితే భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా నియోజక వర్గంలో పార్టీని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను ఎరిగిన అధిష్టానం తాజా నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. సీనియర్ నేతలు, ఒక్కో మండలంలో ఆర్థికంగా, పార్టీ పరంగాను బలమైన నాయకులుండడంతో ఇన్‌ఛార్జ్‌గా ఎవరిని నియమిస్తారనేది నిన్నటి వరకు చర్చనీ యాంశంగా ఉండేది. అయితే తాజా పరిణామం కూడా సొంత పార్టీలోనే చర్చలకు, అసంతృప్తికి తావిచ్చుందనేమాట విన్పిస్తోంది. రాజకీయాల్లో ఏ పదవికి నియామకం జరిగినా అదికొందరికి మోదం, మరికొందరికి ఖేదమనేది అంతా ఎరిగిందే. నెల్లిమర్ల నియోజక వర్గ తాజా పరిణామాలు అలాంటివేనని, పార్టీ అజెండాయే తమ అజెండాగా అందరికీ ఉంటుందని సగటు టిడిపి కార్యకర్త మాట.

మజ్జి వారి ఇంట..పసుపు ముహూర్తపు సందడి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్, వైఎస్సార్ సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను) మజ్జి పుష్పాంజలి దంపతుల కుమార్తె మజ్జి సిరి సహస్రకు వివాహ నిశ్చయ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పసుపు ముహూర్తం(పసుపు దంచడం) సందడిగా జరిగింది. ధర్మపురిలోని సిరి సహస్ర రైసింగ్ పాలస్ లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముత్తైదువులు ముహూర్తపు పసుపును దంచి పెండ్లి కుమార్తె సిరి సహస్రను ఆశీర్వదించారు. ఈ వేడుకలో చిన్న శ్రీను దంపతులకు చెందిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , డిప్యూటీ సి.ఎం. రాజన్న దొర సతీమణి రోజా, పాలకొండ ఎంఎల్ఏ సతీమణి విశ్వసరాయ కళావతి , బొబ్బిలి ఎంఎల్ఏ. సతీమణి చిన్నమ్మలు, ఎస్.కోట ఎం.ఎల్ .సి. ఇందుకూరి రఘురాజు సుబ్బలక్ష్మి, విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతిదేవి, కోలగట్ల శ్రావణి , డి .సి.సి.బి. ఛైర్‌పర్సన్ అవనాపు భావన, ఏ.పి.స్టేట్ గిరిజన కార్పొరేషన్ ఛైర్పర్సన్ స్వాభాస్వాతీ రాణీ, బుడా ఛైర్ పర్సన్ ఇంటి పార్వతి, ఏ.పి.స్టేట్. వెలమ సంఘం ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు వారి సతీమణి, ఏ.పి.స్టేట్. బి.సి. సంఘం డైరెక్టర్ శ్రీమతి పిళ్ళా వినాయకమ్మ, ఏ.ఎం.సి. ఛైర్ పర్సన్ దండి అనంత లక్ష్మీ, బొమ్మి ఉమా మహేశ్వరిగారు వైఎస్ఆర్. సీపీ యువజన విభాఘం ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ శ్రీమతి అవనాపు భార్గవి, పలాస నియోజకవర్గం ఇంచార్గ్ కె.వి. సూర్యనారాయణరాజు , ఎక్స్ డీసీసీబీ ఛైర్మన్ రమణ రాజు, ఎక్స్ మున్సిపల్ ఛైర్మన్ ఇంటిగోపాలరావు, వైఎస్ఆర్ సి.పి. సీనియర్ నాయకులు శ్రీ పిళ్ళా విజయ్ కుమార్, శ్రీ పతివాడ అప్పల నాయుడు గారు, శ్రీ బంటుపల్లి వాసుదేవ రావుగారు, వైఎస్ఆర్ సి.పి. యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ వారి శ్రీమతి బెల్లాన పావని, ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ ఉప్పు ప్రకాశరావు. వారి శ్రీమతి , శ్రీ త్రయ వర్ధిక వైష్ణవ సంఘం ప్రెసిడెంట్ క్రిష్ణాజీ వారి శ్రీమతి, బంగారం వెండి వర్తకుల సంఘం ప్రెసిడెంట్ గోవిందా జ్యూయలర్స్ వారి కోడళ్ళు, గుర్ల, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, విజయనగరం, రామభద్రపురం, తెర్లాం, గంట్యాడ, ఎస్.కోట, జామి, రామభద్రపురం, పార్వతీపురం, డెంకాడ, పూసపాటిరేగ మండలాలు నుండి జెడ్పీటీసీలు, ఎంపిపి లు అధిక సంఖ్యలో పాల్గొని పెండ్లి కుమార్తె సిరి సహస్రను ఆశీర్వదించారు.